## కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో మరే నియోజకవర్గంలోనూ జరగడం లేదు.

# నిజమైన నాయకత్వం, నిజమైన అభివృద్ధికి నిదర్శనం మన కూకట్‌పల్లి

మీకు తెలుసా? రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి హైదరాబాద్ మహానగరానికి జీవనోపాధిని వెతుక్కుంటూ వస్తున్న ప్రతి పదిమందిలో ముగ్గురు కూకట్‌పల్లినే నివాసయోగ్యంగా ఎంచుకుంటున్నారు. ఫలితంగా కూకట్‌పల్లిపై ఏరోజుకారోజు పెరుగుతున్న ఒత్తిడిని అధిగమించడానికి లోక్‌సత్తా ఎప్పటికప్పుడు తాజాగా అభివృద్ధి కార్యక్రమాల్ని రూపొందిస్తోంది, వాటి అమలుకు శాయశక్తులా కృషిచేస్తోంది.



### ప్రియమైన కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలారా,

లోక్‌సత్తా మీద, నా మీద నమ్మకంతో శాసనసభ్యునిగా గెలిపించినందుకు మరోసారి మీ అందరికీ కృతజ్ఞతలు. కూకట్‌పల్లి లోక్‌సత్తా నియోజకవర్గంగా గెలిచినప్పటినుంచీ ఇవ్వాల్టిదాకా జరిగిన అభివృద్ధి సమగ్ర వివరాల్ని మీ పరిశీలన కోసం ఈ కరపత్రంలో పొందుపరుస్తున్నాం. కేవలం రెండేళ్ళ స్వల్పవ్యవధిలో ఇంత భారీ అభివృద్ధిని సాధించిన మరో నియోజకవర్గం రాష్ట్రంలోనే లేదు. అయితే ఎంత అభివృద్ధిని సాధిస్తున్నప్పటికీ రోజురోజుకూ మన నియోజకవర్గానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వస్తున్న వలసల వల్ల జనాభా పెరుగుతోంది. అయినప్పటికీ తాజా ఇబ్బందులను కూడా గట్టిగా ఎదుర్కొంటూ మనం ముందుకు వెళ్తున్నాం. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. ఈ అభివృద్ధి ప్రక్రియ మరింత వేగవంతం కావాలన్నా, ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలన్నా పౌరులుగా మీ భాగస్వామ్యం, మద్దతు కూడా నిరంతరాయంగా అవసరం.

పౌర సమాజం ఒక్కతాటిపై కదిలివచ్చి నన్ను ఏవిధంగా గెలిపించారో, నియోజకవర్గం అభివృద్ధి విషయంలో కూడా మీరు నాకు తోడుగా వుంటే లోక్‌సత్తా మీ కలల్ని నిస్సందేహంగా సాకారం చేస్తుంది. మాకింత మద్దతునివ్వండి .. కూకట్‌పల్లిని అభివృద్ధికి దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా నిలబెట్టి చూపిస్తాం.

– డాక్టర్ జయప్రకాష్ నారాయణ్, ఎమ్మెల్యే

**అనేక సంవత్సరాల పాటు అభివృద్ధికి దూరంగా, నగర శివారు పెద్ద కాలనీల్లో ఒకటిగా మాత్రమే మిగిలిపోయిన కూకట్‌పల్లి నియోజకవర్గం .. లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్‌ను శాసనసభ్యునిగా గెలిపించుకున్న తరువాత ఎంత వేగంగా అభివృద్ధిని సాధిస్తోందో ఈరోజు మనందరం కళ్ళారా చూస్తున్నాం.**

ఆలోచన, అవగాహన వున్న ఒక సమర్థుడైన నాయకుడు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని తీసుకువచ్చిన అభివృద్ధితో ఇప్పుడు మన నియోజకవర్గం స్వరూపమే మారిపోయింది. సంప్రదాయ రాజకీయ పార్టీల్లాగా ప్రజల్ని తాత్కాలిక తాయిలాలతో మభ్యపెట్టకుండా. అతి తక్కువ వనరులతో అత్యుత్తమ ఫలితాలు ఎలా సాధించాలో లోక్‌సత్తా మన నియోజకవర్గంలో రుజువు చేసి చూపించింది. ఫలితంగా కేవలం రెండేళ్ళ కాలంలో 700 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు బీజం వేస్తే, 250 కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయి. మిగిలినవీ రాబోయే కొన్ని నెలల్లోనే పూర్తికాబోతున్నాయి. అభివృద్ధితోపాటు ప్రతి పౌరుడూ తన కాళ్ళమీద తాను నిలబడేలా, వివక్ష లేకుండా ఎదిగే అవకాశాల్ని కల్పించడం కూడా తన బాధ్యతగా భావించి ఆ దిశగా కూడా అనేక కార్యక్రమాలను ప్రారంభించింది.

రాజకీయం, పరిపాలన జనం చుట్టూ మాత్రమే తిరగాలని తొలినుంచీ బలంగా వాదిస్తున్న లోక్‌సత్తా కూకట్‌పల్లిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు 'లోక్‌సత్తా పంథా'లో కృషి చేస్తోంది. ఇప్పుడు కూకట్‌పల్లి రాష్ట్రంలోనే అతివేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గాల్లో ఒకటి.చేసిన చిన్న పనినే భూతద్దంలో పెట్టి చూపించకుండా ఈ చిన్న కరపత్రంలో కూకట్‌పల్లి నియోజకవర్గం లోక్‌సత్తా పాలన కింద ఎంత అభివృద్ధి చెందిందో 'ఖచ్చితమైన లెక్కలు సాక్ష్యంగా' మీకు సమగ్రంగా అందిస్తున్నాం. ఇదంతా 'ఒకేఒక శాసనసభ్యుడి బలం' వున్న లోక్‌సత్తా పార్టీ చేసిచూపించింది. కూకట్‌పల్లి నియోజకవర్గం లోక్‌సత్తా మోడల్ నియోజకవర్గంగా శాశ్వతంగా చరిత్రలో మిగిలిపోతుంది.

**కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ పనుల కొరకు రూ.700 కోట్లు కేటాయించడం జరిగింది. అందులో రూ.250 కోట్ల పనులు పూర్తయినవి. రూ.450 కోట్ల పనులు ప్రారంభమైనవి.**

**1)** 2005 నుండి పూర్తిగాకుండా ఉన్న హస్మత్‌పేట్ మంచినీటి పైపులైన్ల పనులు రూ.26 లక్షలతో పూర్తిచేయడమైనది. అలాగే రూ.90లక్షల వ్యయంతో ట్యాంక్ పనులు పూర్తి కావస్తున్నాయి.

**2)** చాలాకాలంగా నిలిచిపోయిన మూసాపేట్ మంచినీటి పైపులైన్ల నిర్మాణం రూ.70 లక్షల వ్యయంతో పూర్తయింది. దీనివల్ల లక్షమంది జనాభాకు లబ్ధి చేకూరింది.

**3)** కృష్ణ ఫేజ్ – 3 వాటర్ సప్లయి కోసం ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావడం జరిగింది. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిధుల నుండి రూ.80 లక్షలు వెచ్చించి మంచినీటి కాలుష్య నివారణ పనులు పూర్తిచేయడం జరిగింది. మరొక రూ.50 లక్షలు కూడా మంజూరైవున్నాయి.

**4)** ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కూకట్‌పల్లికి వస్తున్న 8 ఎం.జి.డి. మంచినీటిని 14 ఎం.జి.డికి పెంచడం జరిగింది. దీనిని 20 ఎం.జి.డి.కి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**5)** 96 బోర్‌వెల్స్ వేయడం జరిగింది. సత్యనారాయణ స్వామి కాలనీ మరియు పర్వత్‌నగర్‌లలో సుమారు రూ.24 లక్షల వ్యయంతో బూస్టర్ పంపు ఏర్పాటుచేశాం. ఫలితంగా నీటి సరఫరా వేగం పెరిగింది. నీటి విడుదల సక్రమంగా విడుదల చేయడానికి అవకాశం ఏర్పడి, సుమారు రెండువేల మంది ప్రజలకు ప్రయోజనం కలిగింది.

**6)** కెపిహెచ్‌బి ఫేజ్–6లో కొంతకాలంగా నిలిపివేయబడిన స్విమ్మింగ్‌పూల్, ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తిచేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.

**7)** ఆర్.కె సొసైటీ నుంచి రాజీవ్‌గాంధీనగర్ (మూసాపేట్) వరకూ వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం రూ.1.7 కోట్లతో పూర్తి చేయడం జరిగింది.

**8)** పదేళ్ళుగా పూర్తి కాని ఫతేనగర్ నుంచి బేగంపేట్‌ను కలిపే ఫ్లై ఓవర్ పనులు రూ.21.98 కోట్ల వ్యయంతో వేగంగా జరుగుతున్నాయి.

**9)** ఇందిరాగాంధీపురం నుంచి బల్కంపేట్‌ను కలిపే రైల్వే అండర్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి.

**10)** ఐ.డి.ఎల్ చెరువు నుంచి కైతలాపూర్ వరకూ 60 అడుగుల వెడల్పున్న 2 కి.మీ. రోడ్డు విస్తరణ పనులు రూ.13 కోట్ల వ్యయంతో కొనసాగుతున్నాయి.

**11)** మూసాపేట్ నుంచి మలేషియన్ టౌన్‌షిప్ వరకు 80అడుగుల వెడల్పు గల 5 కి.మీ. రోడ్డు విస్తరణ పనులకోసం రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది.

**12)** హైటెక్ సిటీ నుంచి పర్వత్‌నగర్ మీదుగా ఎర్రగడ్డ వరకూ రూ.12 కోట్ల వ్యయంతో 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి.

**13)** రూ.42 కోట్లతో మంజూరైన పంజాగుట్ట నుంచి మదీనగూడ – 200 అడుగుల రోడ్డు విస్తరణ పనులు మెట్రో రైల్ నిర్మాణం కారణంగా ఆలస్యమవుతున్నాయి. ఆరు ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణం కోసం మనం మెట్రోరైల్ సంస్థకు ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది. త్వరలోనే ఈ ఇబ్బంది తీరనుంది.

**14)** కెపిహెచ్‌బి రోడ్ నెం.1 నుండి ఉషా ముళ్లపూడి జంక్షన్ వరకూ రూ.4.5 లక్షలతో సర్వీస్ రోడ్డు నిర్మాణం దాదాపు పూర్తయింది. విద్యుత్‌శాఖ ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడినుంచి మార్చాల్సిన చిన్న పని మాత్రం మిగిలివుంది; త్వరలోనే ఈ మార్గం పూర్తిగా అందుబాటులోకి వస్తుంది. ఫలితంగా జెఎన్‌టియు జంక్షన్ మీద ఒత్తిడి తగ్గుతుంది.

**15)** చాలాకాలంగా లక్షలాది మంది ప్రజలు ఇబ్బంది పడుతున్న హైటెక్‌సిటీ రైల్వే అండర్ బ్రిడ్జి రహదారులను 70 లక్షల వ్యయంతో రోడ్డు వెడల్పు, సీసీ రోడ్డు, బి.టి.రోడ్డు నిర్మాణం ద్వారా ట్రాఫిక్ సమస్యకు కొంత పరిష్కారం సాధించడం జరిగింది. ఈ రోడ్ల ఫలితంగా కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలతోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలక్కూడా ప్రయోజనం కలిగింది.

**16)** హైటెక్ సిటీ ఫ్లైఓవర్ పనులకుగాను రైల్వే శాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రూ.20 కోట్ల అదనపు నిధులు మంజూరు చేయించడం జరిగింది. కానీ పనులు పూర్తికావడంలో ఇప్పటికే చాలా ఆలస్యమైన కారణంగా .. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పనులు వేగంగా పూర్తయ్యేందుకు కృషి చేస్తున్నాం.

**17)** కూకట్‌పల్లి నియోజకవర్గంలో మురుగునీటి శుద్ధి కోసం 6 నీటిశుద్ధి కేంద్రాల (ఎస్‌టిపి)ను నిర్మించాలని సూచించడం జరిగింది. అందులో గతంలోనే మంజూరైన కాజాకుంట ఎస్‌టిపి రూ.12 కోట్లతో పూర్తిచేయడం జరిగింది. బాలాజీనగర్ దగ్గర ఉన్న ఐడిఎల్ చెరువు ఎస్‌టిపి రూ.12 కోట్ల వ్యయంతో నిర్మాణ దశలో ఉంది.

**18)** బేగంపేట్ నాలా విస్తరణ పనులు రూ.31.4 కోట్ల వ్యయంతో 90 శాతం పూర్తయ్యాయి. ఫిష్ మార్కెట్ నుండి మెయిన్ నాలా విస్తరణ పనులకు రూ.14 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

**19)** హస్మత్‌పేట్ నాలాపై ఉన్న 37 ఆక్రమణలు తొలగించి రూ.2.4 కోట్ల వ్యయంతో దానిని విస్తరించడం జరిగింది.

**20)** నియోజకవర్గం పరిధిలో దాదాపు 200 సి.సి రోడ్లు మరియు 90 బి.టి.రోడ్ల పనులు పూర్తయినవి. 50 సి.సి. రోడ్లు, 35 బి.టి.రోడ్లు నిర్మాణదశలో ఉన్నాయి.

**21)** కోటి రూపాయలతో చిన్న వర్షపు నీటి కాలువ పనులు పూర్తయినవి. రూ.60 లక్షల పనులు వివిధ దశలలో ఉన్నాయి.

**22)** 35 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం పూర్తయి వినియోగంలో ఉన్నాయి. మరో 15 నిర్మాణ దశలో ఉన్నాయి.

**23)** 96 ప్రభుత్వ ఖాళీ స్థలాలను కబ్జాల పాలవకుండా రక్షించడం కోసం రూ.11 కోట్ల వ్యయంతో కాంపౌండ్‌వాల్స్ కట్టడం జరిగింది. శాసనసభ్యులు డాక్టర్ జేపీ ప్రమేయంతో ప్రారంభమైన 'లేక్ ప్రొటెక్షన్ కమిటీ' స్ఫూర్తితో ఇప్పుడు మొత్తం జీహెచ్‌ఎంసీ పరిధిలో చాలా సరస్సులు రక్షించబడ్డాయి.

కూకట్‌పల్లిలో ఉన్న 14 చెరువులను సర్వే చేసి వాటికి FTL రాళ్ల ఏర్పాటుకు రూ.7.7 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికే మూడు చెరువులకు FTL రాళ్లు పాతడం జరిగింది. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వానికి పైసా ఖర్చు లేకుండా, ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యంతో రు.45 లక్షల వ్యయంతో ముళ్ళకత్వ, ఐడిఎల్ చెరువులకు ఫెన్సింగ్ పనులు జరుగుతున్నాయి.

24) రూ.8 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలోని వివిధ పార్కులను అభివృద్ధి చేసి, ప్రజల వినియోగంలోకి తీసుకురావడం జరిగింది.

25) ఫుట్‌పాత్‌లు మరియు సెంట్రల్ డివైడర్ నిర్మాణం పనుల కొరకు రూ.3 కోట్లు ఖర్చు చేయడమైనది. రూ.6 కోట్ల పనులు మంజూరయ్యాయి.

26) లోవోల్టేజ్ ఇబ్బందులను అరికట్టేందుకు బాలానగర్, కైతలాపూర్, జె.ఎన్.టి.యు, మెట్రోలవద్ద రూ.12 కోట్ల వ్యయంతో నాలుగు 33 కెవి సబ్‌స్టేషన్ల పనులు ప్రారంభ దశలో ఉన్నాయి.

27) తక్షణ విద్యుత్ ఇబ్బందులను అరికట్టేందుకు రూ.1.7 కోట్లతో ఐడిపిఎల్ నుండి కెపిహెచ్‌బి (బాలాజీనగర్) వరకూ రెండు 132 కె.వి. లైన్ పనులు పూర్తయి, ప్రయోజనాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.

28) సుమారు రూ. 300 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 220 కె.వి. సబ్‌స్టేషన్ కొరకు స్థల సేకరణ జరుగుతున్నది.

29) 2009 నుండి ఒక్కొక్కటీ రూ.3 లక్షల వ్యయంతో మొత్తం నూటయాభై 11 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్లను నియోజకవర్గంలో ఏర్పాటుచేయడం జరిగింది.

30) 2010 సంవత్సరంలో పాఠశాలల స్థితిగతులపై రూ.5.16 కోట్ల విలువైన పనులకు సమగ్ర నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. అందులో భాగంగా రూ.3 కోట్లతో 60 కొత్త తరగతి గదుల పనులు పూర్తయ్యాయి. అలాగే మరో కోటి రూపాయల వ్యయంతో తరగతి గదుల నిర్మాణం జరుగుతోంది. 1.05 కోట్లతో 74 టాయ్‌లెట్ల నిర్మాణం పనులు చాలావరకూ పూర్తయ్యాయి.

31) 17 కొత్త పాఠశాలలకు అనుమతి పొందడమైనది. స్థల సేకరణ ఇబ్బందుల వలన పనులు ఇంకా మొదలు కావాల్సివుంది.

32) మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో నాణ్యతాలోపాల్ని అధిగమించడం కోసం ఒక మంచి ఎన్‌జీవోను ప్రభుత్వానికి సూచించడం జరిగింది. ఇది చాలాకాలంగా ప్రభుత్వ పరిశీలనలో వుంది.

33) లోక్‌సత్తా, అక్షరక్రాంతి సంస్థలు సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, ఫిజిక్స్, మ్యాథ్స్ కొరకు అదనపు క్లాసులు నిర్వహించడం జరుగుతున్నది. ఈ ఫలితంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈ ఏడాది పదవ తరగతి పాస్‌పర్సంటేజీ బాగా పెరిగింది. ఈ ఏడాది 6,7 తరగతుల విద్యార్థులకు లోక్‌సత్తా, జెన్యా ఫౌండేషన్‌లు సంయుక్తంగా కిట్స్ ద్వారా బోధనకు ఏర్పాట్లు చేయడం జరిగింది.

34) కూకట్‌పల్లిలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా 1650 మంది యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరిగింది. నిరుద్యోగులు దళారుల ద్వారా మోసపోకుండా, లోక్‌సత్తా ద్వారా నేరుగా 80 కంపెనీల ప్రతినిధులతో ఇంటర్వ్యూలు ఏర్పాటు చేయించడం జరుగుతోంది.

35) నైపుణ్యం లేని నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఏర్పాటుచేసి వారిని అర్హులుగా తీర్చిదిద్దడం జరుగుతుంది. ఇందులో భాగంగా శ్యాం టెక్నాలజీస్ ద్వారా మల్టీమీడియాలో శిక్షణ, ప్రభుత్వ సంస్థ ద్వారా ఫార్మా సెక్టారులో శిక్షణ, 40 మంది యువతకు సికింద్రాబాద్‌లోని గ్రౌండ్, మూసాపేటల్లో ఉచితంగా పోలీస్ ట్రెయినింగ్ ఇవ్వడం జరిగినది.

36) మహిళా స్వయం సమృద్ధిలో భాగంగా చాక్లెట్ల తయారీ, ఉచిత టైలరింగ్, సంచులు, పేపర్‌బ్యాగులు, మరియు టీషర్టుల తయారీలో శిక్షణ. మూసాపేట్‌లో 15 మందికి MS Office శిక్షణ, 130 మంది వృద్ధులకు జీ-టెక్ టెక్నాలజీ ద్వారా కంప్యూటర్ శిక్షణ.

37) కూకట్‌పల్లి రైతుబజార్‌కు ఉన్న డిమాండ్ రీత్యా అక్కడ జరుగుతున్న అవినీతిని అరికట్టి, అందరు రైతులకు న్యాయం చేసేందుకు ఒక బహుళ అంతస్థుల భవనం ప్రతిపాదించడమైనది.

38) కెపిహెచ్‌బి - జె.ఎన్.టి.యు. రోడ్‌లో ఉన్న నాన్‌వెజ్ మార్కెట్‌ను రోడ్ నెం.1కు మార్చేందుకు ప్రతిపాదించాం. అందుకు అనుగుణంగా ప్రస్తుతమున్న రోడ్డును వెడల్పు చేయడం జరిగింది. విద్యుత్‌శాఖ స్తంభాలను మార్చే పని మిగిలివుంది. ఇది పూర్తయితే చాలావరకూ జెఎన్‌టియు రోడ్డులో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.

39) సంచార రైతుబజార్ ద్వారా ఉల్లిపాయల ధర రూ.60 ఉన్నప్పుడు రూ.18కే విక్రయించేలా చర్యలు చేపట్టడం జరిగింది.

40) భరత్‌నగర్ మార్కెట్ వేరేచోటికి మార్చడానికి స్థలసేకరణ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.

41) పారిశుధ్య కార్మికులకు జీతాల చెల్లింపులో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకై నేరుగా బ్యాంకు ఖాతాలకు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా 1650 మందికి బ్యాంక్ ఖాతాలు ఇప్పించడం జరిగింది. మరియు 1704 మందికి ESI & PF కార్డులు ఇవ్వడం జరిగింది.

42) కూకట్‌పల్లిలో తొలిసారిగా 74 అంగన్‌వాడీ సెంటర్ల ఏర్పాటు ప్రారంభమైంది.

43) కూకట్‌పల్లిలో 2010-11 సంవత్సరానికి 2500 మందికి వివిధ రకాల పెన్షన్లు మంజూరు చేయడం జరిగింది.

44) వివేక్‌నగర్‌లో నివాసముంటున్న 350 మంది రేషన్‌కార్డులను మూసాపేట్ సమీపంలో ఉన్న షాప్ నెం. 289కి బదిలీ చేయడం జరిగింది. దీనివల్ల వారికి 5 కి.మీ. దూరం తగ్గుతుంది.

45) రచ్చబండ కార్యక్రమంలో వచ్చిన 37 వేల రేషన్‌కార్డు అప్లికేషన్‌లను కంప్యూటరీకరించడమే కాక అందరికీ త్వరగా రేషన్‌కార్డులు వచ్చేలా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.

46) రచ్చబండ కార్యక్రమంలో వచ్చిన 3230 వేల పెన్షన్ అప్లికేషన్‌లను కంప్యూటరీకరణం చేయడమే కాకుండా అర్హులైన 1600 మందికి పెన్షన్ ఇప్పించే ఏర్పాటు త్వరలో చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

47) డీలర్ల వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల వివరాలు సేకరించి వాటిని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఇప్పుడు కూకట్‌పల్లిలో అన్ని షాపులు సరైన సమయములు పాటిస్తున్నాయి. మంచి సేవలు అందిస్తున్న ఇద్దరు డీలర్లను సన్మానించడం జరిగింది.

దిల్‌కుష్ నగర్‌లో ఎంతోకాలంగా పెండింగ్ ఉన్న రేషన్‌షాపుతో పాటు నియోజకవర్గంలో కొత్తగా **17** షాపుల కేటాయింపు జరిగింది.

**48)** AAY పథకం ద్వారా **62** మంది కుష్టురోగులకు ప్రతినెలా **35** కిలోల బియ్యం అందేలా ఏర్పాటుచేయడం జరిగింది.

**49)** గ్యాస్ కనెక్షన్‌ల జారీలో జరుగుతున్న అవినీతిని అరికడుతూ రూ.**2300** కే కనెక్షన్ వచ్చేలా సుమారు **1000** మందికి లబ్ధి చేకూర్చడం జరిగింది.

**50) 10** లక్షల జనాభాకు ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పట్టణ ఆరోగ్య కేంద్రంగా మార్చమని, ఒక కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థాపించ మని ఆరోగ్యశాఖ కార్యదర్శిని కోరడం జరిగింది. దీనితో పాటుగా **12** సబ్‌సెంటర్ల కోసం స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపడం జరిగింది. **104** సేవలను ప్రతి మూడవ శుక్రవారం, మరియు నెలలో నాలుగో సోమవారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సేవలను జిహెచ్‌ఎంసి పరిధిలోనే మొట్టమొదటిగా కూకట్‌పల్లిలో ప్రారంభించడం జరిగింది.

**51)** ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో నడుస్తున్న రాందేవ్‌రావు హాస్పిటల్‌ను **50** పడకల నుండి **100** పడకలకు పెంచేలా ప్రతిపాదనలు పంపించడం జరిగింది. NGO ద్వారా మూసాపేట్‌లోని ప్రజలకు తక్కువ ఖర్చులో ఆరోగ్య సదుపాయాన్ని తీసుకురావడమే కాక.. వారిద్వారా జెనెరిక్ డ్రగ్స్‌ను జిహెచ్‌ఎంసి పరిధిలో మొట్టమొదటగా ప్రారంభించడం జరిగింది.

**52)** మూసాపేట్‌లో ఉన్న అన్ని బెల్టు షాపులనూ స్థానిక ప్రజల సహకారంతో మూసివేయించడం జరిగింది.

**53)** ట్రక్ పార్కును మెట్రో నుంచి బొల్లారం రోడ్డుకు బదిలీ చేసేలా ప్రతిపాదించడం జరిగింది.

**54)** ఈ ఏడాది నాలాల పూడికతీత కోసం రూ. **1.4** కోట్లు మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకోవడం కోసం సుమారు రూ.**2.21** కోట్లు వ్యయంతో పనులు పూర్తయ్యాయి.

**55)** యూసఫ్ నగర్, ఎ.వి.బి పురంలో ఇంటినెంబర్లు ఇప్పించడం జరిగింది.

**56) 2008** నుంచి పెండింగ్‌లో ఉన్న తూర్పు కాపు కులం ధృవీకరణ బార్‌కోడ్ సమస్యను పరిష్కరించడం జరిగింది. తద్వారా **1000** మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పొందడానికి, మిలటరీలో చేరడానికి అవకాశం కలిగింది.

**57)** నియోజకవర్గ పరిధిలో సుమారు **6** వేల సోడియం వేపర్ ల్యాంప్స్‌ను సుమారు రూ.**2** కోట్ల వ్యయంతో ఏర్పాటుచేయడం జరిగింది. రూ.**17.5** కోట్లతో హైమాస్ లైట్లు ఏర్పాటుచేయడం జరిగింది.

**58)** పర్యావరణ రక్షణలో భాగంగా 'గ్రీన్ కూకట్‌పల్లి ఉద్యమం' ప్రారంభించడం జరిగింది. విద్యార్థుల ద్వారా .. మొక్కలు పెంచుతామనే సొంత పూచీకత్తుతో **4500** మొక్కల్ని పంపిణీ చేయడం జరిగింది. అలాగే పాలిథిన్ / ప్లాస్టిక్ కవర్ల వాడకానికి ప్రత్యామ్నాయంగా – మహిళలకు పేపర్‌బ్యాగులు, జ్యూట్‌బ్యాగుల తయారీలో ఉచిత శిక్షణనిచ్చి వారు స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించింది. అలాగే, మట్టి వినాయక విగ్రహాలను నియోజకవర్గంలో తొలిసారిగా పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలిచింది.

**59)** ప్రజలకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించడం, వారి సందేహాల నివృత్తి కోసం 'ఉచిత న్యాయసలహాలు' కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. హైకోర్టు సీనియర్ న్యాయవాది ఒకరు ప్రతి ఆదివారం ఉదయం **10** నుంచి **12** గంటల దాకా తన సేవలనందిస్తున్నారు.

**60)** ప్రభుత్వ పథకాల సమాచారం తెలియక సాధారణ ప్రజలు పడుతున్న ఇబ్బందుల్ని నివారించడం కోసం ఒక సీనియర్ బ్యాంక్ మేనేజర్ ద్వారా సలహాలు, సూచనలు పొందే ఏర్పాటు చేశాం. ప్రతి మొదటి, మూడవ శనివారాల్లో ఉదయం **10** నుంచి **12** గంటల దాకా ఈ సేవలు లభ్యమవుతాయి. మరోవైపు ఈ పథకాల్ని ఎవరూ దుర్వినియోగం చేయకుండా, సరైన లబ్ధిదారులకే ఫలితాలు అందేందుకు కూడా ఈ కార్యక్రమం సాయపడుతోంది.

**61) 18** నెలల లోపు వయసున్న పిల్లలకు ఎప్పుడు ఏ టీకాలు వేయాలో సమాచారం తెలుపుతూ www.vaccidate.in అనే ఒక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

**62)** బాలానగర్‌లో రు.**30** కోట్లతో ఫ్లైఓవర్ మంజూరైంది.

**63)** దీన్‌దయాళ్ నగర్‌లో రు.**10** కోట్లతో నాలాపై బ్రిడ్జి మంజూరైంది.

---

**కూకట్‌పల్లి నియోజకవర్గంలో లోక్‌సత్తా పార్టీ అడుగుపెట్టిననాటినుంచీ జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సాధ్యమైనంత సమగ్రంగా ఈ కరపత్రంలో పేర్కొనడం జరిగింది. ఇవేకాక ఇంకా పలు కార్యక్రమాలు ప్రతిపాదనల స్థాయిలో, కొన్ని ప్రారంభస్థాయిలో వున్నాయి. స్థలాభావం వల్ల వాటన్నిటినీ ఇందులో పేర్కొనలేకపోయాం. ఎప్పటికప్పుడు తాజా బులెటిన్ల ద్వారా కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాల వివరాల్ని తెలియజేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎప్పట్లాగే, ప్రజా సమస్యలను వేగంగా నమోదు చేయడానికి www.kukatpallynow.com వెబ్‌సైట్‌ను, కింద పేర్కొన్న చిరునామాలో మా కార్యాలయాన్ని ఉపయోగించుకోవడం ద్వారా కూకట్‌పల్లి ప్రగతి మరింత వేగవంతమయ్యేలా మాకు సహకరించాలని సవినయంగా కోరుతున్నాం.**

**కూకట్‌పల్లి కార్యాలయం** ఇంటి నెంబర్ 32/27, 3వ అంతస్తు, సర్దార్ పటేల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్. ☏ 40150139